నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శుక్రవారం జనవరి 17, 2025 www.navatelangana.com

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని ఔరవాణి కి చెందిన సిలివేరు మహేష్‌కు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం కాంగ్రెస్ జిల్లా నాయకులు సట్టు సత్తయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఔరవాణి కాంగ్రెస్ నాయకులు నడిగోటి శేఖర్ ముక్కముల నాగరాజు శివరాత్రి ఏడుకొండలు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ -చండూరు

మున్సిపాలిటీ పరిధిలో గురువారం అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ను ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న పట్టణంలో ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ఏర్పాటు కావటం సంతోష దాయకమన్నారు. క్లినిక్ నిర్వకులు డా. మద్దెల లఖన్, ఆశ కిరణ్ లు మాట్లాడుతూ ప్రజలకు ఆయుర్వేద చికిత్స పై నమ్మకం కలిగించాలనే ఉద్దేశంతో ఈ క్లినిక్ ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పన్నాల లింగయ్య కర్నాటి లక్ష్మయ్య విజయ్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-త్రిపురారం

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరగనున్నాయని ఆ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం త్రిపురారం మండల కేంద్రంలో మహాసభల జయప్రదం చేయాలని ఇంటింటికి కరపత్ర ప్రచారం నిర్వహించారు అనంతరం మండల నాయకుల తో కలిసి రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజా సమస్యల పరిస్థితి ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని వాటి పరిష్కారం కోసం మహాసభల్లో సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందాలి అంటే వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి కావాలని విద్య, వైద్యం, ఉపాధి అందరికీ అందుబాటులోకి రావడం, గ్రామాల్లో పట్టణాల్లో మౌలిక వసతుల సాధన కోసం ఈ మహాసభల్లో పోరాటాల రూపకల్పన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీను,మండల నాయకులు బెక్కం ఈదయ్య, దైద జానకమ్మ, వల్లపు సోమయ్య, ఎస్.కె జానీ, తదితరులు పాల్గొన్నారు.

చెరువుగట్టు బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

- ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు
- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం చెరువుగట్టు శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకుఅవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఛాంబర్‌లో ఈ సంవత్సరం నిర్వహించనున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 2 న ప్రారంభమై, ఫిబ్రవరి 9న ముగుస్తాయని, 2న నల్గొండ పట్టణ పురవీధుల్లో నగరోత్సవంతో ప్రారంభమవుతాయని, 4న స్వామి వారి కల్యాణ మహోత్సవం, 5 న స్వామి వారి శేష వాహన సేవ, ఫిబ్రవరి 6న స్వామి వారి అగ్నిగుండాలు, 7న దీపోత్సవ సేవ, శేష వాహన సేవ, 8 న మహా పూర్ణాహుతి, ధ్వజారోహణం 9న గ్రామోత్సవం ఉంటాయని వివరించారు. బ్యారికేడింగ్ తో క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని , ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు రద్దీని పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇన్‌చార్జి డీఎస్పీ బి. రమేష్ స్పందిస్తూ బ్రహ్మోత్సవాల భద్రత కోసం ప్రతిరోజు మూడు విడతలుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకుగాను, 900 మంది పోలీసులు సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు. చెరువుగట్టు పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బందిని , అలాగే అవసరమైతే నార్కట్‌పల్లి మండలం సిబ్బందిని విధులకు నియమించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. రోడ్లలకు మరమ్మతులు చేపట్టాలని, తాగునీటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం చెరువుగట్టుపై 33 కె వి జనరేటర్లు రెండు ఉన్నాయని ఆలయ అధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలుపగా రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనంగా ట్రాన్స్‌ఫార్మర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చెరువుగట్టు వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు, శాసనసభ్యులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, ఇంచార్జ్ డి.ఎస్.పి జీ. రమేష్, దేవాదాయ శాఖ కమిషనర్ కే. భాస్కర్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్, జిల్లా అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు బైక్ దొంగల అరెస్టు

- 5 బైకులు స్వాధీనం
- డీఎస్పీ రాజశేఖర్‌రాజు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్టు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు.గురువారం మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పట్టణంలోని హనుమాన్‌పేట ఫైఓవర్ వద్ద గురువారం టూటౌన్ పోలీసులు వాహనాలను తనిఖీలు చేస్తుండగా నెంబర్ ప్లేటు లేని బుల్లెట్ బండిపై ఒక వ్యక్తి వెళ్తుండగా పోలీసులు పట్టుకోని విచారించగా అది చోరి చేసిన వాహనమని తేలింది. దీంతో అతన్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారణ చేశారు. ఐదు ద్విచక్ర వాహనాలను చోరీ చేసినట్లు నిందితుడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా రెంటచింతల మండలం పాల్వాయి జంక్షన్ గ్రామానికి చెందిన శీలం నాగరాజు అలియాస్ నత్తోడు కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్నారు. నర్సారావుపేట, వినుకొండ, మిర్యాలగూడ పట్టణాల్లో ఇండ్ల ముందు పార్క్ చేసి ఉన్న నాలుగు పల్సర్, ఒక బుల్లెట్ మోటార్ సైకిళ్లు చోరీ చేశారు., వీటిని మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మునుకుంట్ల కృష్ణకు తక్కువ ధరకు విక్రయించారు. దీంతో టూటౌన్ పోలీసులు కృష్ణను అదుపులోకి తీసుకోని అతని వద్ద ఉన్న నాలుగు పల్సర్ మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాల విలువ సుమారు రూ.6లక్షల వరకు ఉంటుంది. ఇద్దరు నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టూటౌన్ సీఐ నాగార్జున, ఎస్ఐలు హరీష్‌రెడ్డి, రాంబాబు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది బాలకృష్ణ, కల్యాణ్, సాయిరెడ్డి పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- డీఎంహెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాసులు



నవతెలంగాణ- కొండమల్లేపల్లి

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నందు డివిజన్ పరిధిలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులకు, సూపర్వైజర్లకు, ఫీల్డ్ ఆఫీసర్లకు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విధుల్లో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. సమయపాలన పాటించనివారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఎల్ హెచ్ ఓ కేసవరి, పిఓడిటి కృష్ణకుమారి, డీఓఎంసి హెచ్ అరుంధతి, డీఐ ఓ పద్మజ, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి, సూపర్వైజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



సాగర్‌ను సందర్శించిన ప్రపంచ దేశాల కైట్‌ఫ్లయర్స్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను గురువారం పలు దేశాలకు చెందిన కైట్‌ఫ్లయర్స్ సందర్శించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అంతర్జాతీయ పతంగుల పండుగను (కైట్ ఫెస్టివల్) హైదరాబాదులో ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఫెస్టివల్ కు భారత దేశంలోని 14 రాష్ట్రాల నుంచే కాక ప్రపంచవ్యాప్తంగా జపాన్ ,థాయిలాండ్ ,మలేషియా, ఇండోనేషియా ,కంబోడియా ,వియత్నాం ,శ్రీలంక ,పోలాండ్ ,కెనడా ,సింగపూర్ ,ఫ్రాన్స్ ,ఉక్రెయిన్ సుమారు 20 దేశాల నుండి కైట్ ఫ్లయర్స్ పాల్గొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ కైట్ ఫెస్టివల్ లో పాల్గొన్న వారు గురువారం తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌ను సందర్శించారు. ముందుగా బుద్ధవనం చేరుకున్న ఈ బృందం బుద్ధవనంలోని మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరం, బుద్ధ చరిత వనం, ధ్యానవనం ,స్తూప వనాలను సందర్శించారు. వీరికి బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన్ ,ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర లు ఘనంగా స్వాగతం పలికారు . ఈ బృందానికి మహా స్తూపం సమావేశ మందిరంలో బుద్ధ వనం గురించి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం వీరు టూరిజం లాంచీలో నాగార్జున కొండను సందర్శించారు. వీరితోపాటు టూరిజం అధికారులు లోకేష్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

లయన్స్ వృద్ధాశ్రమ అభివృద్ధికి రూ.10 లక్షలు

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణ శివారులోని లయన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ పెన్సింగ్, సీసీ కెమెరాలను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం వృద్ధులకు దుస్తులు, బెడ్ సీట్లు, మెత్తలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమ అభివృద్ధికి తన సొంత నిధుల నుండి రూ. 10 లక్షలు కేటాయిస్తానని పేర్కొన్నారు. ఆ నిధులతో వృద్ధాశ్రమానికి అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ మోహన్ రెడ్డి, చాప్టర్ ప్రెసిడెంట్ కందాల పాపిరెడ్డి, ప్రతినిధులు ఎర్ర శంభు లింగారెడ్డి, బాణాల రామ్ రెడ్డి, పోతుల రాములు, బి కృష్ణమూర్తి డాక్టర్ డి. సూర్య కుమార్, ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్రావు, కార్యదర్శి కె. లక్ష్మీనారాయణ రెడ్డి, కోశాధికారి ఎల్లపు రెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పూజర్ల శంభయ్య, నకిరేకల్ మునిసిపల్ చైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్, నాయకులు గాదగోని కొండయ్య, సిహెచ్ సుధాకర్, మిర్యాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

- రైతు సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల



నవ తెలంగాణ -నకిరేకల్

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని రైతు సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల కోరారు. బుధవారం రాత్రి పట్టణంలోని మూడో వార్డులో ఐద్వా రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని విమర్శించారు. మహిళలపై రోజురోజుకు హత్యలు అత్యాచారాలు పెరిగిపోతున్న కూడా ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మహిళా సాధికారత అంటూ ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వాలు వారి సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు బహు రోజు ఇందిర, కేవీపీఎస్ జిల్లా నాయకులు ఒంటెపాక కృష్ణ, నాయకులు రావిరాల మనమ్మ ,చొప్పరి మంగమ్మ, కాడింగు జానమ్మ, శిరీష, ధనలక్ష్మి, అక్షిత పాల్గొన్నారు.

లబ్దిదారుల ఎంపికపై ఫీల్డ్ సర్వే



నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డుల మంజూరు,ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకై క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సర్వే నిర్వహించమని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి ఆధ్వర్యంలో మండలంలోని శివన్న గూడ,లెంకలపల్లి,మర్రిగూడ, ఎరగండ్లపల్లి గ్రామాలలో రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో ఫీల్డ్ సర్వే నిర్వహించడం జరిగింది.ఆమె వెంట మండల్ స్పెషల్ ఆఫీసర్ బి.వేణుగోపాల్,తహశీల్దార్ బక్క శ్రీనివాసులు,ఏవో హేమలత,సిబ్బంది ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-క్లాక్‌టవర్

పట్టణంలోని సంకల్ప హాస్పిటల్‌లో కొంత కాలనంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రవికి రజక సంఘం నాయకులు యలిజాల శంకర్, జయం ఇనిస్టిట్యూట్ ఐతరాజు లక్ష్మణ్ అమ్మ స్వచ్ఛంద సంస్థ సహకారంతో వారి కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐతరాజు ప్రసాద్, నడిగోటి నాగరాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదన తగదు

- బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్ కోరారు. గురువారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటికే 58 ఏండ్లు వున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ 61 ఏండ్లకు గత ప్రభుత్వం పెంచిందని, మరో మారు 2నుండి 4ఏండ్లు పెంచాలనే ప్రతిపాదన చేయడం సరైంది కాదన్నారు. ఏ ఉద్యోగి పదవీ విరమణ వయస్సు పెంపు కోరడం లేదని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వయస్సు పెంపు సరైంది కాదన్నారు. ఇప్పటికే లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి కోసం చూస్తున్నారని ఈ తరుణంలో పదవీ విరమణ వయస్సు పెంచి నిరుద్యోగులను ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడాన్ని బంజారా ఉద్యోగుల సంఘం వ్యతిరేకిస్తోందని తెలిపారు.ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కో కన్వీనర్లు నాగేశ్వర్ రావు, తుకారాం, మాత్రు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవానికి ఆహ్వానం

నవతెలంగాణ- నకిరేకల్

కేతపల్లి మండలం కొప్పోలు గ్రామంలో జనవరి 31 ఫిబ్రవరి ఒకటో తేదీ జరిగే శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తిరుపతమ్మ తల్లి స్వాములు ఆహ్వానించారు గురువారం నకిరేకల్ పట్టణంలోని ఆయన నివాసంలో స్వాములు కలిసి కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని కోరారు.

భీమారం- సూర్యాపేట రహదారికి మరమ్మతులు



నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

వేములపల్లి మండల పరిధిలోని బీమారం-సూర్యాపేట రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను గురువారం మొల్కపట్నం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పాదూరి కిరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పూడ్చి వేశారు. సంక్రాంతి పండుగ రోజు తన స్నేహితుడు పోరెడ్డి వెంకటరమణరెడ్డి రోడ్డుపై ఉన్న గుంతల వల్ల ప్రమాదం జరిగి మృతిచెందడంతో స్పందించి సొంత ఖర్చుతో రోడ్డుపై ప్రమాదకర ప్రాంతాల్లో మట్టితో నింపి పూడ్చి వేయించారు. శెట్టిపాలెం నుంచి మొల్కపట్నం వరకు ఉన్న గుంతలను పూర్తిగా మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు కాంట్రాక్టర్ నిర్మాణ సమయంలో కొంతమేరా వదిలి వేయడంతో గుంతలు పడి తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యంతో ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతల వల్ల ప్రతిరోజు అనేక ప్రమాదాలు జరుగుతుండడంతో పలువురు మృత్యువాత పడుతుండగా అనేక మంది గాయాలపాలై ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. సమస్యను పరిష్కరించాలని అనేకమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. రోడ్డుపై గుంతల వల్ల తమ స్నేహితుడు వెంకటరమణరెడ్డి మృతిచెందాడు. ఇంకెవరూ కూడా మృతిచెందకుండా, గాయాలపాలు కాకుండా తమవంతుగా రోడ్డుకు మరమ్మతులు చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును పూర్తిగా తారు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొమ్మగాని సురేష్, కొలిపాక నాగేందర్, బొమ్మగాని వెంకటరమణ, నరేష్, సతీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



జనార్ధన్‌శర్మ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

నందిభట్ల జనార్దన్ శర్మ సార్ జర్నలిజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో శర్మ సార్ ప్రథమ వర్థంతిని గురువారం నిర్వహించారు. శర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్టు హమీద్ మాట్లాడుతూ తన మిత్రుడు సహచరుడు శర్మ భౌతికంగా లేకపోవడం బాధాకరమన్నారు. టిపిసిసి నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ విప్లవోద్యమంలో కలిసి పనిచేసిన కాలం నాటి నుంచి జర్నలిజం లో సేవలు అందించిన చివరి రోజుల వరకు తనతో విడదీయరాని అనుబంధం ఉందని, తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎం.డి. అస్లాం, కలిమెల నాగయ్య, నాజీం, చిట్యాల శ్రీనివాసరావు, అన్నెబోయిన మట్టయ్య, అల్లుబెల్లి మనోజ్ కుమార్, గుండెపూరి వెంకటేశ్వర్లు, నామిరెడ్డి నరేందర్ రెడ్డి, అయూబ్, భువనగిరి అశోక్, పుప్పాల యాదగిరి, అమరారపు తిరుమలేష్, మంద సైదులు, కందుల రాంప్రసాద్, జంగా లక్ష్మణ్ యాదవ్, బొంగరాల మట్టయ్య, అల్లుబెల్లి వెంకట్, శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా వేణుగోపాల్ రెడ్డి, మహేష్, పాపులర్ వెంకన్న, జయరాజ్, నాగరాజు, శివ, వేణుప్రసాద్, సైదయ్య, కాంగ్రెస్ నాయకులు మహబూబ్ అలీ, తెలంగాణ ఉద్యమ నాయకులు పోస్టల్ రామయ్య, అంబటి నాగయ్య, దేగ విటి, బెల్లంకొండ హరి, హనుమయ్య పాల్గొన్నారు.



నేటి నుంచి ప్రజానాట్యమండలి జిల్లాస్థాయి శిక్షణా తరగతులు



నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని కొండాపురం గ్రామంలో నేడు, రేపు నిర్వహించనున్న ప్రజానాట్యమండలి జిల్లాస్థాయి శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జే నరసింహరావు పిలుపునిచ్చారు. గురువారం కొండాపురం గ్రామంలో జిల్లాస్థాయి ప్రజానాట్యమండలి శిక్షణ తరగతుల కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఈ నెల 17, 18వ తేదీలలో కొండాపురంలో శిక్షణాతరగతులను జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజానాట్యమండలి కళాకారులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు ప్రజానాట్యమండలి కార్యదర్శులు వేల్పుల వెంకన్న, యాదాల వీరస్వామి, కందుల శ్రీకాంత్, కోటేశ్వరరావు, జయరాజు, నందిపాటి సతీష్, రామలక్ష్మణులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ

- ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-మునగాల

నవతెలంగాణ దినపత్రిక నిజాలను నిర్భయంగా బయట పెడుతుందని మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నవతెలంగాణ విలేకరి అలుగుబెల్లి వెంకటరెడ్డి, స్టేషన్ సిబ్బందితో కలసి నవతెలంగాణ పత్రిక క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంచి వార్తలు కథనాలను అందించడంలో నవతెలంగాణ పత్రిక ముందుబాగాన వుంటుందన్నారు. నిరంతరం పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తెస్తుందని గుర్తుచేశారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా వుండాలని సూచించారు. నవతెలంగాణ పత్రిక మరి న్ని విజయాలను సా ధిస్తూ ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ కల్లు శ్రీనివాసరెడ్డి, బి.లక్ష్మణ్, వినోద్, డి.జ్యోతి, బి.రోజా, వెంకటేశ్వర్లు, రాంబాబు, బాబా సాహెబ్, సరోజన పాల్గొన్నారు.

కాశయ్య మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-పాలకీడు

మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య మృతి సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఈనెల 8న ఆకస్మికంగా మరణించిన కాశయ్య చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కాశయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి సీపీఐ(ఎం) ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తాను మిర్యాలగూడ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పాలకీడు సర్పంచిగా పనిచేసిన కాశయ్య, ఈ గ్రామ అభివృద్ధికి, స్థానిక సమస్యల పరిష్కారానికి, పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం మండలం కేంద్రంలో విలేకరుల సమావేశంలో పలు అంశాలపై ఆయన ప్రసంగించారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చి మోడీ ఏడు నెలలు అవుతున్నా ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా, బరితెగించి ప్రజలపై మరింత పన్నుల బారం మోపుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో రోజురోజుకు పేదరికం, నిరుద్యోగం, అసమానతలు పెరిగిపోతున్నాయని, ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. మరోవైపు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన ఈ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని, తద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు కొదమ గట్ల నగేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, మండల నాయకులు గుర్రం ధర మూర్తి, ఎరెడ్ల మల్లారెడ్డి, దిద్దుకుంట పురుషోత్తం రెడ్డి, మాతంగి ఏసురత్నం, నన్నే పొంగ రమేష్, తొ రికొండ వెంకటేశ్వర్లు, కొండ పెద్ద ఎల్లయ్య, దిద్దకుంట్ల రాంరెడ్డి, పొదిల శేఖర్ పాల్గొన్నారు.

పల్లె సౌభాగ్యమే.. దేశ సౌభాగ్యం

- ఎమ్మెల్యే మందుల సామేలు



నవతెలంగాణ-తుంగతుర్తి

పల్లె సౌభాగ్యమే దేశ సౌభాగ్యమని, ఆనందాలు, సిరిసంపదలతో పల్లెలు సుభిక్షంగా ఉండాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో పంట చేతికి వచ్చి ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకునే అతి పెద్ద పండుగ సంక్రాంతి అని అన్నారు.ప్రజా ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని,అందులో భాగమే ఫ్రీ బస్సు,ఇందిరా క్యాంటీన్లను కూడా మహిళలకు కేటాయించిందని గుర్తు చేశారు.అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,సుంకరి జనార్దన్,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,దాయం ఝాన్సీ రెడ్డి,పట్టణ అధ్యక్షులు రాంబాబు,మిట్టగడుపుల అనోక్,మల్లెపాక సుమన్,పొన్నాల సృజన్ మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ



నవతెలంగాణ-మునగాల

మహిళలు ముగ్గుల పోటీలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. గురువారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సీపీఐ(ఎం) మహిళా సంఘం, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, తాడు పందెంలు నిర్వహించారు. ఈ పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను ప్రభుత్వాలు అరికట్టి మహిళలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు, పార్టీ జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి జ్యోతి, వట్టెపు సైదులు, మిట్టగడపల ముత్యాలు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, నందిగామ సైదులు, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు చిన్న సైదులు, గ్రామశాఖ సభ్యులు, రావులపెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, ఇంటూరి హుస్సేన్, ములకలపల్లి సైదులు, నాగరాజు, మామిడి గురు మూర్తి, గల్లా సుధాకర్, కామల్ల ప్రసాద్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు ములకలపల్లి ఝాన్సీ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-మునగాల

సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని జగన్నాపురం గ్రామంలో గురువారం సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ, ఐద్వా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్‌కె.ఖాజాబీ పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలను ఎల్ల ప్పుడూ కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంల పార్టీమండల కార్యదర్శి బుర్రిశ్రీరాములు. ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు త్రివేణి, బచ్చలకూరి మంగమ్మ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిల్లేపల్లి నరసింహారావు,ఎస్కే సైదా, బచ్చలకూరి స్వరాజ్యం,పార్టీ మండల కార్యవ ర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న మండల కమిటీ సభ్యులు వెంపటి వీరబ్రహ్మం,మండవ వెంకటాద్రి, శాఖ కార్యదర్శులు భూతం వెంక న్న,దైద సైదులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్,డివై ఎ ఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వి నోద్,నాయకులు ఎస్కే ఖాదరు, మహిళా సంఘం మండల కమిటీ సభ్యురాలు వెంపటి మైసమ్మ, గ్రా మ మహిళా సంఘం కమిటీ స భ్యురాలు దొడ్డి సుభద్ర, ఎస్కే మీ రా,బొల్లం తిరపమ్మ, శ్రీదేవి, పద్మ, వీరమ్మ, పలువురు మహిళల పాల్గొన్నారు.

కాంగ్రెస్ విధేయుడు తమ్ముడు వెంకన్న

- సర్వోత్తమ్ రెడ్డి వేనారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్‌ని నమ్ముకుంటూ విధేయుడుగా ఉన్న తమ్ముడు గడ్డం వెంకన్న నిండునూరేళ్ల సుఖసంతోషాలతో జీవించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి అన్నారు. గురువారం స్థానిక వైట్ హౌజ్‌లో జరిగిన వెంకన్న జన్మదిన వేడుకలో వారు మాట్లాడారు. పార్టీ వీడకుండా గడ్డు పరిస్థితులలో మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి వెంట ఉంటూ వచ్చాడని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో దామన్న నాయకత్వంలో కార్యకర్తలకు పదవుల భర్తీలో న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, గాజుల రాంబయమ్మ పాల్గొన్నారు.

పేద ప్రజల గొంతుకగా నవతెలంగాణ పత్రిక

- డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ మహేశ్వర్



నవతెలంగాణ-చివ్వెంల

ప్రజా సమస్యలను వెలికితీసి పేద ప్రజల గొంతుకగా నవతెలంగాణ దినపత్రిక నిలిచిందని ఎస్ఐ మహేశ్వర్ అన్నారు. మండల పోలీస్ స్టేషన్‌లో గురువారం నవతెలంగాణ దినపత్రిక క్యాలెండరును ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన విషయాలను వారి కష్టాలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ కృషి చేస్తుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలు తీర్చకుంటే నిర్భయంగా ప్రజల వైపు ఉంటూ ప్రజలకు న్యాయం జరిగే విధంగా పత్రిక కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మండల రిపోర్టర్ కోడి సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మానవీయ జీవితాచరనే లక్ష్మారెడ్డికి నిజమైన నివాళి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

మానవీయ జీవిత ఆచరనే కాకి లక్ష్మారెడ్డికి ఇచ్చే నిజమైన నివాళి అని పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాకి లక్ష్మారెడ్డి ఆరవ వర్ధంతి గురువారం ఆయన స్వగ్రామం అమర్‌నగర్‌లో నిర్వహించారు. భూస్వామ్య వారసత్వాన్ని ఒదులుకుని బాల్యం నుండే పోరాట బాట పట్టి కడదాకా పీడిత ప్రజల కోసం నిలబడి, కలబడిన వాడు కాకి లక్ష్మారెడ్డి అని పలువురు వక్తలు కొనియాడారు. బొప్పారం గ్రామానికి సర్పంచ్‌గా ఉన్న కాలంలో కులవివక్ష తీవ్రంగా కొనసాగుతున్న సందర్భంలోనే దళిత వాడల్ని ఊరిలోకి తీసుకొచ్చిన సామాజిక విప్లవ కారుడని కొనియాడారు. సిద్ధాంతాలతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ ఆయన జీవితాచరణ నుండిస్ఫూర్తి పొందవచ్చని అన్నారు. ప్రతి వర్ధంతి సందర్భంగా ఆయన సంస్మరనార్థం అందిస్తున్న పురస్కారాన్ని ఈ సంవత్సరం 1993లో జరిగిన ఎన్కౌంటర్ మృతుడు దొబ్బల కాంతయ్య భార్య లతకు అందించారు. ఈ కార్యక్రమానికి విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు రాయపూడి చిన్ని అధ్యక్షత వహించగా సీపీఐ నాయకులు కంబాల శ్రీనివాస్, జీవీఎల్, తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల వేదిక నియోజక వర్గ కన్వీనర్ మేకల నాగేశ్వర రావు, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పీడీఎస్‌యూ పూర్వ నాయకులు పందిరి నాగిరెడ్డి, హరికిషన్ తదితరులతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. లాక్ష్మారెడ్డి త్యాగాలను స్మరిస్తూ రచయిత యోచన రచించగా అరుణోదయ విమలక్క గానం చేసిన రెండు గీతాలను ఈ సమావేశంలో విడుదల చేసారు.

మానసిక వికలాంగుల అనాథాశ్రమానికి లక్ష విరాళం

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడకు సమీపంలోని అశోక్ నగర్‌లో గల స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధాశ్రమానికి కోదాడ పట్టణానికి చెందిన వీరేపల్లి వెంకట సుబ్బారావు వారి సతీమణి రుక్మిణమ్మ జ్ఞాపకార్థంగా లక్ష రూపాయల విరాళంను కోదాడలోని వారి నివాసంలో సంస్థ నిర్వాహకులు శనగల జగన్మోహన్‌కు అందజేశారు. అమెరికాలో స్థిరపడిన వారి కుమారుడు వీరేపల్లి వెంకటేశ్వరరావు సతీమణి స్మిత తో కలిసి కోదాడకు వచ్చిన సందర్భంగా ఈరోజు దివ్యాంగుల అనాధాశ్రమాన్ని సందర్శించి అనాథలను మానసిక దివ్యాంగులను చేరదీసి ఆశ్రయం కల్పిస్తున్న నిర్వాహకులు శనగల జగన్మోహన్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు. దివ్యాంగులకు, సంస్థకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా కొనుగోలు చేయాలి

- బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-తిరుమలగిరి

వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి అన్నారు.. గురువారం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల సూచికలు ఏర్పాటు చేయకుండా రైతులకు అవగాహన ఏర్పరచకుండా నిర్లక్ష్యం వ్యవహ రిస్తున్నారన్నారు. రైతులు పండించిన సన్నధాన్యానికి 500 బోనస్ ఇస్తామని ప్రకటించి నెల దాటుతున్న బోనస్ డబ్బులు ఖాతాలో జమ చేయలేదన్నారు. కందులు మార్కెట్‌కు వస్తున్నా తూతూ మంత్రంగా వ్యవసాయ మార్కెట్లలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి కొనుగోలు మరిచారన్నారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి నీళ్లను సాగుకు రైతులకు చివరి ఆయకట్టు వరకు అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రైతు మండల కోఆర్డినేటర్ సంకేపల్లి నరోత్తమరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షకీల్ పాష, మున్సిపాలిటీ మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడేపు సురేందర్, మున్సిపాలిటీయూత్ మైనార్టీ సెల్ యూత్ అధ్యక్షుడు షేక్ ఖాసిం,ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య యాకూబ్ నాయక్, కోఆప్షన్ సభ్యుడు షేక్ యాకుబ్ పాషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుకూరి బాబు, బిఆర్ఎస్ మండల నాయకులు చిలుకల రమేష్, కొమ్ము మధు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతు



- డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేయి గళాలు ఉద్యమంలో తాము పాల్గొంటామని డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని క్యూ న్యూస్ ఆఫీస్‌లో జరిగిన మార్నింగ్ విత్ తీన్మార్ మల్లన్న కార్యక్రమలో ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. బీసీల పక్షాన నిలబడి తన గళం వినిపిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఎంఆర్‌పీఎస్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారు. మల్లన్న నాయకత్వం లో లక్ష డప్పులు వేయి గళాలు కార్యక్రమంలో అందరం కలిసి పాల్గొంటామని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో గౌడ సంఘం నాయకులు జైహింద్ గౌడ్, తమ్మడబోయిన అర్జున్, సంగెం సూర్యారావు పాల్గొన్నారు.

'నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు'



నవతెలంగాణ-కోదాడటౌన్

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలో హుజూర్ గర్ రోడ్డులో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఆటో డ్రైవర్లకు వాహనదారులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు లైసెన్సును రద్దు చేస్తామన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ తాము క్షేమంగా ఉండడంతో పాటు ఎదుటివారు కూడా క్షేమంగా ఉండే విధంగా నడుచుకోవాలన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సమ్మద్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పత్రికలు వారధిలా పనిచేయాలని ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్, ఎంపీడీఓ హసీం అన్నారు. గురువారం నవతెలంగాణ పత్రిక క్యాలెండర్‌ను పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ హసీం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ ప్రజా సమస్యల పై ప్రత్యేక కథనం రాయడంలో ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దస్తగిరి, ఎంపీడీవో ఆఫీస్ సూపరింటెండెంట్ చారి, జర్నలిస్టులు ఎరుకల సైదులు, సుందర్ పాల్గొన్నారు.

నేర నియంత్రణలో సీసీలే కీలకం

- డీఎస్పీ శ్రీ ధర్ రెడ్డి



నవతెలంగాణ-మునగాల

నేర నియంత్రణలో ప్రధాన పాత్ర సీసీ కెమెరాలే కీలకమని కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నరసింహపురం గ్రామ శివారులో శ్రీ కృష్ణ హోమ్స్ కాలనీలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాలనీ వాసులు రూ.2 లక్షల వ్యయంతో నూతనంగా 14 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసంకోవటం అభినందనీయమన్నారు. సమాజంలో దోపిడీలు దొంగతనాలు హత్యలు ఇతర అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు నేరనియంత్రణ చేసేందుకు మరియు నేరస్తులను పట్టించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ నివాసాల ముందు వ్యాపార సంస్థల ముందు కాలనీలో తమ రక్షణ కోసం తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో జనసందోహం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్, సాగర్ఎడమ కాలువ కమిటీ మా జీ చైర్మన్ చింతకుంట లక్ష్మీనారా యణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మ న్ కందుల కోటేశ్వరరావు,శ్రీకృష్ణ హెూమ్స్ కాలనీ అధ్యక్షుడు విలాస కవి రమేష్ రాజ్, కాలనీ కమిటీ సభ్యులు కత్తి వెంకటేశ్వర్లు, సత్తార్ రాయపి రెడ్డి, శ్రీరామ్ భాస్కర్, గోపతి ఉపేందర్, గోపిరెడ్డి పాల్గొన్నారు.

సాగుకు యోగ్యం గాని భూముల గుర్తింపునకు సర్వే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సాగుకు యోగ్యంకాని భూములను గుర్తించడానికి రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా బుధవారం మండల పరిధిలోని అమరవరం అమర్‌నగర్ గ్రామాలను సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ మరియు ఇండ్ల స్థలాల కింద ఉన్న వ్యవసాయ భూములను రికార్డులల్లో లేని భూములను గుర్తించడానికి ప్రభుత్వం ఆదేశాల మేరకు సర్వే జరుగుతుందన్నారు దానిలో భాగంగానే సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాలు అయితే ఇండ్ల ప్లాట్ల కింద ఉన్న భూములు రియల్ ఎస్టేట్ కింద ఉన్న భూములు మరియు నాలా కన్వర్షన్ కానీ భూములను గుర్తిస్తూ ప్రత్యేకంగా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, ఎమ్మార్వో నాగార్జున రెడ్డి, ఏవో స్వర్ణ, ఆర్ఐ సత్యనారాయణ, ఏఈఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎస్పీ నీటిని విడుదల చేయాలి

- బీఆర్ఎస్ మండల నాయకులు గార్దుల లింగరాజు



నవతెలంగాణ-నూతనకల్

ఎస్ఆర్ఎస్పీ నీటిని విడుదల చేసి చెరువులు కుంటలను నింపాలని బీఆర్ఎస్ మండల నాయకులు గార్దుల లింగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని ఎర్రపాడ్ శివారులో గల ఎస్ఆర్ఎస్పీ కాలువలో కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనలో మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ప్రత్యేక కృషితో నియోజకవర్గానికి రెండు పంటలకు నీటిని అందించి సస్యశ్యామలంగా తీర్చిదిద్దారన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ పాలనలో ఎడారిగా మారిందని విమర్శించారు. అమలుకు నోచుకోని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. రైతు భరోసా జాడే లేదని, వరి ధాన్యానికి బోనస్ అందరికీ వారి ఖాతాలో జమ కాలేదని గుర్తు చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ఎస్సారెస్పీ నీటిని విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. నీటిని విడుదల చేయకపోతే మండల స్థాయిలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య మాజీ వార్డ్ నెంబర్స్ నారాయణ, అనిల్, లింగయ్య రామస్వామి, రైతులు మల్లయ్య, వెంకన్న ,బిక్షం, అశోక్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పెద్దింటి లింగ మల్లారెడ్డి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి మృతని మృతదేహంపై ఎర్రజెండా కప్పి పుష్పగుచ్ఛ ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. మృతునికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఆ పార్టీ మండల నాయకులు సాంబ సురేందర్ రెడ్డి, పులుసు ప్రహ్లాద, అచ్చయ్య, లింగయ్య, తిరుమలేష్ తదితరులున్నారు. .

జైపాల్ రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి కార్యక్రమాన్ని పట్నంలోని ముస్లిం నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీలకు రాజకీయాలకు ప్రాంతాలకు అతీతంగా పనిచేసిన గొప్ప వ్యక్తి సూదిని జయపాల్ రెడ్డి అన్నారు. ఆయన జీవితము స్ఫూర్తిదాయకమన్నారు. ముస్లిం మైనార్టీల కోసం ఆయన చేసిన అభివృద్ధి మరువలేనిది అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి హాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శంషుద్దీన్ బీన్ అజ్మతుల్లా షేక్ జానీ ఎస్.కె ఖాదర్ ఎండి రహీం ఎస్.కె మీరా ముస్తఫా పాల్గొన్నారు.

వ్యవసాయ యోగ్యం కానీ భూముల గుర్తింపు

నవతెలంగాణ-రామన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యం కానీ భూముల సర్వేను గురువారం మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి, స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్, భుక్య యాకూబ్ నాయక్ మండలంలోని వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామాలలో పర్యటించి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నామన్నారు. సర్వే నెంబరు 326, 327 వాటిలో లేబెట్ ప్లాట్ల భూమిల వెరిఫికేషన్ నిర్వహించామన్నారు. అదే సమయంలో రేషన్ కార్డుల కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామపంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

జైపాల్ రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-మోత్కూర్



ఓటమి ఎరుగని నేతగా సూదిని జైపాల్ రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండాగోని రామచంద్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా సూదిని జైపాల్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేలంపుడి వెంకటేశ్వర్లు చౌదరి, అవిశెట్టి అవిలిమల్లు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బాలరాజు గౌడ్, పల్లపు సమ్మయ్య బాలెంల మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు బండారు వెంకటరెడ్డి, అమీర్, మున్నీర్, జంగా వెంకటయ్య, సత్యనారాయణ, యాదయ్య, చందు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పోరాటాల కేంద్రం శోభనాద్రిపురం

- సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-రామన్నపేట





గత కాలం నుండి కమ్యూనిస్టు ఉద్యమాలకు పోరాట కేంద్రంగా శోభనాద్రిపురం ఉన్నదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. స్వాతంత్ర సమరయోధులు కొండకింది శ్రీనివాసరెడ్డి స్మారక కార్యాలయాన్ని ప్రారంభించి, అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యాలయాలు ఉద్యమ కేంద్రాలుగా ఉంటాయన్నారు. గతంలో ఉన్న దోపిడి విధాన వ్యవస్థ వేరు నేడు జరుగుతున్న దోపిడీ వ్యవస్థ వేరని, ఏదేమైనా దోపిడీ జరుగుతూనే ఉండి పేదవాడు బలవుతూనే ఉన్నారన్నారు. మందు పోసి నాలుగు డబ్బులు ఇచ్చి ఓట్లు వేయించుకుంటున్నారు. ప్రజా సమస్యలు గాలికి వదులుతున్నారన్నారు. ఎప్పుడైనా ఎర్రజెండా అవసరం సమాజానికి



ఉందని, ప్రజా సమస్యల పరిష్కారానికి, అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని తరిమికొట్టడానికి పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు కష్టాలు, బాధలు ఎక్కువ అవుతాయని వారికి కమ్యూనిస్టులే మార్గం అవుతారన్నారు. సుందరయ్య గతంలో శోభనాద్రిపురం గ్రామంలో ఉమ్మడి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారని నాటి నుండి నేటి వరకు పెత్తందారుల అధిపత్యాన్ని సహించకుండా అనేక కూలి, రైతు పోరాటాలు చేస్తూ ముందుకు పోతున్నారని వారి పోరాట స్ఫూర్తిని కొనసాగించేందుకు కృషి చేయాలని అన్నారు.

ఏ సమస్య అయినా స్పందించేది కమ్యూనిస్టులే: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శోభనాధపురంలో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహావిష్కరణ అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. మిగతా పార్టీ వారు ఎన్నికల సమయంలోనే ప్రజలకు కనిపిస్తారని ఓట్లు మాత్రమే అడుగుతారని ఆయన అన్నారు. ఏడాది పాలన ముగిసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజు 400 కోట్ల రూపాయలు అప్పు తేస్తున్నామని, గత ప్రభుత్వం తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతున్నామని ముఖ్యమంత్రి అంటున్నారని ఆయన అన్నారు. పెంచిన పెన్షన్ల కోసం అందరూ ఎదురు చూస్తున్నారని దానికోసం పెద్దలు మాట్లాడడం లేదని ఆయన విమర్శించారు. మూసీ నది సుందరీకరణను సీపీఐ(ఎం) సాదరిస్తుందని, కానీ వారి చేతుల్లో చిత్తశుద్ధి కనిపించడం లేదని విమర్శించారు. ముందు మూసీ నదిలో కలుస్తున్న వేలాది ఫ్యాక్టరీల వ్యర్థాలను కలపకుండా ఆపాలన్నారు. ఈ మూసి నది ద్వారా జిల్లా వ్యాప్తంగా 1.65 లక్షల ఎకరాలలో పంటలు సాగుతున్నాయని, అవి విషతుల్యంగా మారుతున్నాయని ఆయన అన్నారు. మూసి సమస్యపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రత్యేక జోన్గా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మూసి పరివాహ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య పరీక్షలను కూడా నిర్వహించాలని సూచించారు. రామన్నపేటలో నెలకొల్పుబోయే అంబుజా సిమెంటు ఫ్యాక్టరీని అడ్డుకోవడానికి పోరాటమే శరణ్యం అని ఆయన అన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ 1972లో శోభనాద్రి పురం గ్రామంలో రాష్ట్రస్థాయి పార్టీ తరగతులు నిర్వహించారని, అప్పుడు జరిగిన తరగతులలో పుచ్చలపల్లి సుందరయ్య పాల్గొన్నారు అని, అప్పుడు నేను పాల్గొన్నాను అని ఆయన తెలిపారు. పూర్తి సమయం పార్టీ ఉద్యమాలకు ఇవ్వాలని అడిగారని ఆయన తెలిపారు. ఈ గ్రామంలో సాయుధ పోరాటాన్ని కొండకింది శ్రీనివాస్ రెడ్డి నడిపారని ఆయన గుర్తు చేశారు. సుందరయ్య ప్రభావంతోనే గీసేవాందే చెట్టు అనే నినాదంతో సొసైటీలు ఏర్పడ్డాయని అని తెలిపారు. రాత్రిపూట తరగతులు పెట్టి ప్రజలను విజ్ఞానవంతులు



చేసింది కమ్యూనిస్టులేనని ఆయన అన్నారు. కమ్యూనిస్టు భావజాలాన్ని అన్ని పార్టీలు వాడుకుంటున్నాయని మనుగడ సాగిస్తున్నాయని, సుందరయ్య తర్వాత కమ్యూనిస్టుల పని అయిపోతుందని అన్నవారి కాలగర్భంలో కలిసిపోయారని, కమ్యూనిస్టు పార్టీ మాత్రం నిలిచి ఉందన్నారు. కౌలుదారి చట్టం తెలంగాణలో తీసుకొచ్చింది సాయిధ పోరాటం వల్లనేనని, నాడు పదిలక్షల ఎకరాల భూమిని పంచింది ఎర్ర జెండానని అన్నారు. కమ్యూనిస్టు పోరాటాలు అనేక విజయాలు సాధించాయని, ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులు, ఎర్ర జెండా ఉందని, భూమి మీద జీవకోటి ఉన్నంతవరకు కమ్యూనిస్టులు, ఎర్రజెండా ఉంటుందన్నారు.

కొండమడుగు నరసింహ మాట్లాడుతూ.. దున్నే వాడికి భూమి కావాలని, కూలి రేట్లు పెంచాలని సంఘాలు కట్టి పోరాడింది సుందరయ్య నేనని ఆయన అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీంచడానికి కేంద్రంలోని బీజేపీ కుట్ర చేస్తుందని ఆయన



ఆరోపించారు. ఉపాధి హామీతో ముడి పెట్టకుండా భూమిలేని ప్రతి నిరుపేదకు 12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ.. అందరూ సుందరయ్య బాటలోనే నడవాలని ఆమె సూచించారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నాయని ఆమె ఆరోపించారు. బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, తినే ఆహారం పైన, మహిళలు ధరించే వస్త్రాలపైన ఆంక్షలు విధిస్తున్నారని ఆమె ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బూరుగు కృష్టారెడ్డి, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీలు పబ్బతి లింగయ్య, నాగటి ఉపేందర్, జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొడిగె బసవ పున్నయ్య, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎండి రషీద్, నాయకులు జంపాల అండాలు, బొడిగే రజిత, కొమ్ము అంజమ్మ, సంగి లింగ స్వామి, కొమ్ము అంజయ్య, ఎర్ర సాయిలు, పాలకూరి నరసింహ, లతీఫ్, బొడిగె సుదర్శన్, జంగిలి కుమార్, ముక్కామల మల్లేశం, ఇర్వి రవి, బీమ్ పాక ప్రశాంత్, వడ్లకొండ రమేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఆటలతో ఐక్యత పెంచుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసచారి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



ఆటలతో ఐక్యత పెంచుకోవాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శ్రీనివాసచారి, సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని మండలంలోని శేరిగూడెం గ్రామంలో అమరవీరుల జ్ఞాపకార్థం సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో ముగింపు సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు గురువారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి శేరిగూడెం, రెండవ బహుమతి, కంకణాలగూడెం యువకులు గెలుచుకున్నారు. యువతీ యువకులు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడం తో పాటు ఐక్యతను కొనసాగించాలన్నారు. క్రీడలతో పాటు మంచి చదువులు ఐఏఎస్, ఐపీఎస్ ఉంటే మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. గత మూడు రోజులుగా నిర్వహించిన క్రీడలకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.ప్రతి సంవత్సరం సహకరిస్తూ యువతీ యువకుల్ని ప్రోత్సహించాలన్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కర్తాల భిక్షం, శాఖ కార్యదర్శి గుంటోజు సుదర్శన్ చారి, నాయకులు తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, బద్దం మల్లారెడ్డి, రాచకొండ రాములు, సింగం నర్సింలు, ఎలిమినేటి బస్వా రెడ్డి, నర్సిరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దోనూరు నారాయణరెడ్డి, సర్కంటి సత్తిరెడ్డి,కేసరి సుదర్శన్ రెడ్డి, గండుప్రతాపరెడ్డి,తుమ్మల జలంధర్ రెడ్డి, నిర్వహకులు అనిమల్లలింగస్వామి,వి. విజయ్,కర్తల రామకృష్ణ పాల్గొన్నారు.

మల్లారెడ్డి ఆశయాలు సాధిస్తాం..

బండారు మల్లారెడ్డి ఆశయాలు పార్టీ కొనసాగిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. శ్రీనివాస చారి అన్నారు. మండలంలోని శెరిగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ సీనియర్ నాయకులు బండారు మల్లారెడ్డి సంతాప సభ గురువారం నిర్వహించారు. మల్లారెడ్డి గత 30 ఏళ్లుగా పార్టీ సభ్యునిగా కొనసాగుతూ వివిధ ప్రజాసంఘాల్లో, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘంలో చురుకుగా పని చేస్తూ ఆదర్శ కమ్యూనిస్టుగా మరణించారన్నారు. కార్యకర్తలు మల్లారెడ్డి ఆశయాలు ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ముత్యాలు, జిల్లా సహాయ కార్యదర్శి గుండు నరసింహ, మండల కమిటీ సభ్యులు కర్తల బిక్షం, శాఖ కార్యదర్శి గుంటోజు సుదర్శన్ చారి, సుర్కంటి సత్తిరెడ్డి, బద్దం మల్లారెడ్డి, సింగం నరసింహ, రాతకొండ రాములు, ఎలిమినేటి బసవరెడ్డి, ఎలిమినేటి నర్సిరెడ్డి, తుమ్మల జలంధర్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

700 మందికి చెత్తబుట్టల పంపిణీ



నవ తెలంగాణ -భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో గ్రామస్తులకు 700 మందికి చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ సీఈవో ఎన్ శోభారాణి, డిఆర్డిఓ టి నాగిరెడ్డి లు హాజరై, మాట్లాడారు. చెత్త సేకరణ కోసం 700 చెత్త బుట్టలను పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ , గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

అయోడిన్ ఉప్పు అనార్థాలపై అవగాహన

నవతెలంగాణ-రామన్నపేట



ప్రతి ఒక్కరూ అయోడిన్ ఉప్పు వల్ల కలిగే అనర్థాలను తప్పకుండా తెలుసుకోవాలని, పోషక పదార్థాలు పుష్కలంగా లభించే ఆహారాలను మాత్రమే తీసుకోవాలని ఇనిస్ట్యూట్ ఫర్ ద గ్లోబల్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ బాధ్యులు చిరుమర్తి ఉదయ్ సూచించారు. గురువారం మండలంలోని కక్కిరేణి, ఎన్నారం, పల్లివాడ, మునిపంపుల గ్రామాలలో ఇనిస్ట్యూట్ ఫర్ ద గ్లోబల్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం కళాకారులతో కళ ప్రచార జాత నిర్వహించారు. అంగన్వాడి సెంటర్ లో అందించే పోషక ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలని, సమతుల్య ఆహారం అనేది చురుకైన జీవితనికి, శ్రేయస్సుకు మూలస్తంభమన్నారు. అయినప్పటికీ, నేటి వేగవంతమైన ప్రపంచంలో ప్రజలు ఆహారం యొక్క ప్రాముఖ్యతను విస్మరించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, అంగన్వాడి టీచర్లు సుధా, ఉమా, యశోద, వసంత, ఏఎన్ఎం కేతమ్మ, ఆశా కార్యకర్త కవిత, మంగమ్మ, ధనమ్మ, కళాకారులు అరుణ్, బిక్షపతి, వెంకన్న, శ్రీను, సైదులు పాల్గొన్నారు.

'మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి'



నవతెలంగాణ-వలిగొండ రూరల్

మహిళలు అన్ని రంగాల్లో ముందుండి వారి హక్కుల సాధనకై ఉద్యమించాలని చెర్క జగన్నాథం మెమోరియల్ ట్రస్టు చైర్మన్ పబ్బు నారాయణ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడె సురేష్‌లు అన్నారు. బుధవారం రోజున మండల పరిధిలోని గోకారం గ్రామంలో జగన్నాథం మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నిర్వహణలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ, సురేష్‌లు మాట్లాడారు. భవిష్యత్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు ప్రదానోత్సవం చేశారు.ఇందులో మొదటి బహుమతి చెర్క భవానీ,రెండవ బహుమతి రావుల మనస్విని,మూడవ బహుమతి దేశపాక లావణ్య లు సాధించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మద్దెల రాజయ్య, చెర్క వెంకటేశం, తుర్కపల్లి సురేందర్, పబ్బు యాదగిరి, దేశపాక బాబు, నారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంస్కృతే భూ దందాలు

- నార్మాక్స్ మాజీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



కాంగ్రెస్ సంస్కృతే భూ దందాల అని నార్మాక్స్ ఆస్తుల అమ్మేందుకు కుట్ర చేయడం తగదని కాంగ్రెస్ నాయకులు వాటాలు పంచుకునేందుకే సంస్థ ఆస్తులు అమ్ముకుంటున్నారని ఆ సంస్థ మాజీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి ఆరోపించారు. గురువారం గుట్టలోని విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో నార్మాక్స్ ను కాపాడేందుకు ప్రభుత్వ నుండి గ్రాంట్ తే స్తామని హామీ ఇచ్చి గెలుపొందారని ఇప్పుడు ఆస్తులు అమ్మటం ఏమిటని ప్రశ్నించారు రైతులకు ఐదు రూపాయల బోనస్ ఇస్తామని హామీ కూడా మర్చిపోయారన్నారు.తన హయాంలో 1 లక్ష 20 వేల లీటర్ల పాల సేకరణ జరిగిందని అందులో నుండి 95,000 లీటర్లు అమ్మకాలు జరిగాయవని ప్రస్తుతం 45 వేల లీటర్ల అమ్మకాలు ఎందుకు జరుగుతున్నాయని దుయ్యబట్టారు.నష్టాల పేరుతో డైరీ ఆస్తుల అమ్మేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. ప్రస్తుతం అమ్మలను కుంటున్న ఆస్తులు బ్యాంకు తాకట్టులో ఉన్నాయని వాటిని ఎలా అమ్ముతారని ప్రశ్నించారు. సంస్థ ఆస్తులను ఎట్టి పరిస్థితిలో అమ్మనీయమని రైతులను కూడగట్టి పోరాటానికి సిద్ధమవుతామన్నారు. ఈ సమావేశంలో నార్మాక్స్ డైరెక్టర్ అలివేల రంగారెడ్డి, మాజీ డైరెక్టర్లు దొంతిరి సోమిరెడ్డి, ఒగ్గు బిక్షపతి చింతలపూడి వెంకటరామిరెడ్డి పాల సంఘం చైర్మన్ సందిల భాస్కర్ కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్‌గా జయశ్రీ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ బి జయశ్రీ మండల ప్రత్యేక అధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక అధికారిగా నియమితులైన జయశ్రీని ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎంపీఓ నరసింహారావు, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్, ఏపీవో ప్రశాంతి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



కారు లారీని వెనుకనుంచి ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన గురువారం ఉదయం రాయగిరి గ్రామ శివారులో హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో చోటుచేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం వెంకట్రామ్ తండాకు చెందిన భూక్యా సంతోష్ సంక్రాంతి పండుగ ముగించుకొని గురువారం తన కుటుంబ సభ్యులతో కలిసి అంబర్పేటకు వెళ్తుండగా మార్గమధ్యలో రాయగిరి హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద ఉదయం వారి ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ పెట్రోల్ బంక్‌లోకి వెళ్లేందుకు ఎటువంటి ఇండికేటర్స్ లేకుండా సడెన్‌గా ఎడమ వైపు తిప్పాడు. వెనకాల ఉన్న కార్ సడెన్‌గా కంట్రోల్ అవ్వకపోవటం వల్ల లారీ వెనుక భాగంలోకి దూసుకెళ్లటంతో కార్ ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. కారులో ముందు సీట్‌లో కూర్చున్న సంతోష్ భార్య అనూష(28), కూతురు చైత్ర(7) ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న భూక్యా సంతోష్‌కు, కుమార్తె మోక్షకి, అతని అక్కా బావలు భవాని, రవిలకు గాయాలైనాయి. భువనగిరి రూరల్ సిఐ చంద్రబాబు, ఎస్‌హెచ్‌ఓ సంతోష్ కుమార్ ఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు. ఆర్లెడీ. కలెక్టరేట్ ముందు గీత కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి.

20న కలెక్టరేట్ ఎదుట గీతకార్మికుల ధర్నా

గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాగిరి కృష్ణయ్య

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 20న కలెక్టర్ కార్యాలయం ఎదుట కల్లుగీత కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాగిరి కృష్ణయ్య, జిల్లాఉపాధ్యక్షులు భావాండ్లపల్లి బాలరాజు కోరారు. గురువారం మండల కేంద్రంలో సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెండింగులో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలకు నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గీతవృత్తి చేస్తున్న కల్లుగీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పులిబిక్షం, మండల కార్యదర్శి ఎర్ర రవీందర్, నాయకులు కునూరు మల్లేశం, మండల నాయకులు జితేందర్, మునుకుంట్ల లెనిన్, అంతటి సత్తయ్య, ఎర్ర కాటమయ్య, గుణగంటి మల్లేశం, పల్లె సత్యం, ఆకిటి శ్రీను, కునూరు మల్లేశం ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం



మండల కేంద్రానికి చెందిన కొండ శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలోమృతి చెందగా గురువారం మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అరదీప్‌రెడ్డి సహకారంతో రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి పార్టీ పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న మండల నాయకులు వ్యాసా ఇంద్రారెడ్డి, నాతి రాజు, గర్దాసు లింగయ్య, సోలిపురం అరుణ, బూడిది స్వామి, గట్టు శంకర్, నాతి స్వామి, కోల ఆదిలక్ష్మి, పారుపల్లి రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని పరిశ్రమల నుంచి కాపాడాలి

- టీజేఎస్ జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



యాదాద్రిభువనగిరి జిల్లా హైదరాబాద్‌కు అతి దగ్గరలో ఉండి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్ అన్నారు. గురువారం టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంను పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులో కలిసి వినతిపత్రం సమర్పించారు. సౌత్ పార్ట్ విజయవాడ జాతీయ రహదారిపై నార్త్ పార్ట్ వరంగల్ జాతీయ రహదారిపై యాదాద్రిభువనగిరి జిల్లా విస్తరించి ఉన్నది, కానీ అభివృద్ధికి, చౌటుప్పల్ బీబీనగర్ మండలాలో పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం నుండి యాదాద్రిభువనగిరి జిల్లా ప్రజలు అనేక మానసిక రుగ్మతలకు ఇబ్బంది పడుతున్నారని శ్రీనివాస్ కోదండరాంకు వివరించారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం జిల్లా సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తానని కోదండరాం హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే రామన్నపేట మండలం అంబుజా ఫ్యాక్టరీ ప్రజలతో చెలగాటం ఆడుతుందని తెలిపారు. తక్షణమే అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో చేనేత, రైతుల, కార్మిక,కర్షకుల సమస్యలపై యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్ నేతృత్వంలో జిల్లా కమిటీ ప్రొఫెసర్ కోదండరాంకు అనేక విషయాలపై కులంకుశంగా చర్చించి వినతి ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నకిరెకంటి అశోక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని శ్రీనివాస్ రెడ్డి సహాయ కార్యదర్శులు మందార బాలకృష్ణ రెడ్డి,జమ్మి గిరిబాబు చౌటుప్పల్ మండల నాయకులు సంగిశెట్టి జనార్ధన్ రామన్నపేట మండల అధ్యక్షులు గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

20న కలెక్టరేట్ ఎదుట గీత కార్మికుల ధర్నా

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)



కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి, పెండింగ్‌లో ఉన్న గీత కార్మికుల ఎక్స్ గ్రేషియాల నిధులను విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట 10 గంటలకు నిర్వహించే ధర్నాకు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు గౌడ్, సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని, గీత కార్మికులకు గత్యంతరం లేని పరిస్థితుల్లో చేతి వృత్తినిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కల్లుగీత వృత్తి చేస్తూ ప్రమాదానికి గురై మృతి చెదిన కుటుంబాలకు రావాల్సిన ఏడు కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా నిధులను లస్కర్ గూడాలో కాటమయ్య రక్షణ కవచం కిట్టులను పంపిణీ సభలో సీఎం బకాయిఎక్స్ గ్రేషియా నిధులను విడుదల చేస్తున్నామని ప్రకటించి 5 నెలలు గడుస్తున్న నేటి వరకు నిధులు విడుదల చేయకపోవడంతో బాధితుల కుటుంబాలు పరిస్థితి దుర్భరంగా మారిందని అన్నారు. ధర్నాకు జిల్లా వ్యాప్తంగా సంఘం నాయకులు, గీత కార్మిక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్ మండల నాయకులు మల్లం సత్యనారాయణ గౌడ్, పరకాల చిన్న నారాయణ గౌడ్ ఆత్మకూర్ గౌడ సంఘం ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్ డైరెక్టర్లు నాతి బాలరాజు గౌడ్ బూడిది నాగరాజుగౌడ్ సంఘం నాయకులు లోడి వెంకటయ్య గౌడ్ ,పరకాల వెంకటయ్య గౌడ్, సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్

నవతెలంగాణ-వలిగొండ రూరల్



రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక అధికారులు పారదర్శకంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (పంచాయతీరాజ్) గంగాధర్ అన్నారు. గురువారం మండల నాగారం, కంచెనపల్లి, లోతుకుంట, దుప్పెల్లి, చిత్తాపురం, పొద్దటూరు గ్రామాలలో స్థానిక అధికారులు సర్వే నిర్వహించారు. నాగారం, కంచనపల్లి లో అదనపు కలెక్టర్ గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలో పేదలకు అందించే సంక్షేమ పథకాలైన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని రైతు కూలీలకు 12 వేలు అందజేసే ప్రక్రియ సర్వేను అధికారులు తప్పులు దొర్లకుండా, పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఆర్ఐ మనోహర్, కరుణాకర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జనవరి 17, 2025 | www.navatelangana.com

సీనియర్ సిటిజన్ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మునగాల

ప్రభుత్వం సీనియర్ సిటిజన్ సమస్యలను పరిష్కరించాలని సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి కోరారు. గురువారం మాధవరంలో భూ సర్వే పరిశీలనకు వచ్చిన జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబును కలిసి వృద్ధుల సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు.కని పెంచిన తల్లి దండ్రులు నిర్లక్ష్యాని గురౌతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు పిల్లలు కన్న వారిని పట్టించుకో పోవటం బాధకరమన్నారు. అనే క మంది వృద్దులు అనాధలుగా వుండి పోతున్నారని తెలిపారు. అనంతరం వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సీఈవో శిరీష, తాహసీల్దారు ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని జామ్ లాతండా చెందిన బానోతు బొజ్జకు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజీనాయక్ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ చికిత్స పొందాడని, ఆస్పటల్ ఖర్చును ముఖ్యమంత్రి సహాయనిధికి పంపగా 56 వేలు మంజూరి అయ్యా అన్నారు ఆచెక్కును బాధితునికి అందించామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నవీన్ నాయక్,కరీం,మాజీ సర్పంచ్ భీముడు నాయక్, పీసీసీ ప్రతినిధి భాస్కర్ నాయక్, మాజీ సర్పంచ్ రామారావు నాయక్, తులసిరామ్ నాయక్, సోపావట్ సుమన్ నాయక్, బానోతు నాగునాయక్,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇండ్ల నిర్మాణం

- ప్రభుత్వ భూమి కబ్జా ?
- 13 గుంటలు కాజేసిన రియల్టర్
- కబ్జాపై ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధులపై కేసులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు యాదాద్రి భువనగిరి జిల్లా అతి సమీపంలో ఉండడంతో ఇక్కడి భూములు ధరలు కోట్లలో పలుకుతున్నాయి. కబ్జాదారులు ఇదే అదునుగా భావించి ప్రభుత్వ భూమి పక్కన భూములను కొనుగోలు చేయడం ఆ భూమిని కబ్జా చేయడం, పట్టా భూములు ఉంటే చెరువులు కుంటలను కూడా వదిలిపెట్టకుండా వాటిని మట్టితో నింపి, చదును చేసి సొమ్ము చేసుకుంటున్నారు.

యాదగిరిగుట్ట మండలం మల్రిగూడెంలో 13 గుంటలు ఒక వ్యక్తి, 462 గజాలు మరొక వ్యక్తి ప్రభుత్వ భూమి కబ్జా చేశారు. భువనగిరి జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీలో పని చేసే ఒక ఉద్యోగి ప్రభుత్వ వెబ్‌సైట్‌ను దుర్వినియోగం చేసి కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మాజీ యుడిఆర్ఐ కట్టబెట్టారని ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా మండలంలోని గౌసనగర్ గ్రామంలో రియల్టర్లు కుంటను పూడ్చివేస్తున్నారు. ఎలాంటి మైనింగ్ పర్మిషన్లు లేకుండా అర్ధరాత్రి మట్టిమాఫియా అక్రమంగా మట్టిని తరలిస్తోందని, మట్టి తరలింపుపై గ్రామస్తులు ఫిర్యాదు చేస్తే బెదిరింపులకు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. మట్టి మాఫియా వివరాలను పరిశీలిస్తే కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిపై ఓరియల్టర్ కన్ను పడింది. ఇంకేముంది అదే అదునుగా ఒకే సర్వే నెంబర్ కావడంతో 13 గుంటల భూమిని కబ్జా చేశాడు. అదేమిటని ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తే వారిపైనే ఉల్టా కేసులు పెట్టాడు. వివరాలను పరిశీలిస్తే యాదగిరిగుట్ట మండలంలోని మల్రిగూడెం గ్రామంలో సర్వేనెంబర్ 521లో 4 ఎకరాల 12 గంటల భూమి ప్రధాన బీటీ రోడ్డుకు అనుకొని ఉంది. ఒక ఎకరం ధర సుమారు రెండు కోట్ల వరకు ఉంటుంది.




30 ఏండ్ల క్రితం ఇందిరమ్మ ఇండ్ల కోసం కేటాయించిన ప్రభుత్వ భూమి...

ఉమ్మడి చొల్లేరు గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం మల్రిగూడెం సర్వే నెంబర్ 521లో 4 ఎకరాల 12 గుంటల భూమిని ప్రభుత్వం కేటాయించింది. భూమి చదును చేసి 120 గజాల చొప్పున 2006 సంవత్సరంలో ఇండ్లు లేని పేదలకు 83 ప్లాట్‌లను కేటాయించింది. ప్రజలు సకాలంలో ఇండ్లు నిర్మించుకోక పోవడంతో ఆ పట్టాలు రద్దు అయ్యాయి. అంతలోనే ఒక నెస్కాటెక్ హెూమ్ కెనడా అనే పేరుతో ఒక సంస్థ మొదటగా పోచమ్మ దేవాలయ నిర్మాణం పేరిట ప్రజలను బురిడీ కొట్టించి, సుమారు 462 గజాల భూమిని ఆక్రమించారు. ఆ భూమిని 2017 సంవత్సరంలో చొల్లేరు గ్రామపంచాయతీ రివిజన్ రికార్డులలో నమోదు చేసుకోవడం గమనార్హం. పోచమ్మ దేవాలయం నిర్మాణం పేరిట దేవాలయంతో పాటుగా భక్తులకు అదనపు గదులు అని చెప్పి తను ఇల్లు కట్టుకోవడంతో గ్రామస్తులు ఎదురు తిరిగారు. సర్పంచ్ సైతం కబ్జాను అడ్డుకునే ప్రయత్నం చేశారు. కబ్జా దారులకు ప్రభుత్వ పెద్దల అండ ఉండడంతో కబ్జాను అడ్డుకోలేకపోయారు. అప్పటి కలెక్టర్ అనితా రామచంద్రన్ దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ ప్రభుత్వ భూమి కబ్జాపై సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. రెవిన్యూ అధికారులు కలెక్టర్‌కు తప్పుడు రిపోర్టులు పంపించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమి కబ్జా విషయంపై గ్రామస్తులు కబ్జాదారులను ప్రశ్నించడంతో కబ్జాదారుడే ఉల్టా గ్రామస్తులపై కేసు నమోదు చేయించాడు.

ప్రభుత్వ భూమికి ఇంజక్షన్ ఆర్డర్ ?

ప్రభుత్వ భూమికి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకువచ్చిన ఘనత ఆ కబ్జాదారునికే దక్కింది. ప్రభుత్వ భూమి అక్రమంగా కబ్జా చేయడంతో పాటు గ్రామస్తులు కబ్జాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిపైనే కేసులు పెట్టి, ప్రభుత్వ భూమికి ఇంజక్షన్ ఆర్డర్ ఉందని ఒకే సర్వే నెంబర్ కావడంతో సొంత భూమికి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకొని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసాదించి కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి నిరుపేదలకు దక్కేలా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అడ్డుకున్నందుకు కేసు నమోదు చేశారు: బోదాసు స్వామి- మల్రిగూడెం గ్రామస్తులు



రియాల్టర్ అక్రమ కబ్జాను అడ్డుకోబోతే తన కొడుకు వార్డ్ నెంబర్ కావడంతో అతనిపై కేసు నమోదు చేసి బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపించాడు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ భూమికి హద్దురాళ్ళు నాటి, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ భూమిని కాపాడాలి: గడ్డం లక్ష్మయ్య (గ్రామస్తుడు)



మల్రిగూడెం గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా చేస్తుంటే అడ్డుకోబోతే తప్పుడు కేసులతో తనను ఇరికించి బెదిరించే ప్రయత్నం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాగం స్పందించి కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

మా దృష్టికి రాలేదు: యాదగిరిగుట్ట తహసీల్దార్ దేశ్యా

యాదగిరిగుట్ట మండలం మల్రిగూడెం గ్రామంలో సర్వేనెంబర్ 521లో ప్రభుత్వ భూమి కబ్జా విషయం తమ దృష్టికి రాలేదని యాదగిరిగుట్ట తహసీల్దార్ తెలిపారు. ఈ విషయంపై ఏవైనా పిటిషన్ వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఐద్వా, మాజీ సర్పంచ్ సురిగి మణెమ్మ ఆధ్వర్యంలో నల్గొండ మండలం లోని చందనపల్లి గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. అనంతరం జరిగిన గ్రామసభకు మాజీ సర్పంచ్ సురిగి మనమ్మ అధ్యక్షత వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కాలినడక నుండి ఇప్పుడు విమానం నడిపే వరకు మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని . మహిళలు ప్రస్తుతం ఎక్కడ రాజీ పడకుండా మన లక్ష్యం వైపు సాగుతూనే ఉండాలని బతుకు బాటను వేసుకొని రంగవల్లి నైపుణ్యమే కాకుండా రాజకీయ చైతన్యం పెంచుకోవాలని అన్నారు. సోషల్ మీడియాలోని మంచినే ఎంచుకుంటే అదో అవకాశం హింస ద్వారా కానీ చెడును ఎంచుకుంటే మాత్రం అది విషవలయం ఇప్పుడు ఆ మంచి చెడుల విచక్షణ లోపించడమే ఆందోళనకరంగా మారిందని అన్నారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ చందనపల్లి గ్రామానికి చెత్త డంపింగ్ యార్డ్ శాపంగా మారిందని దోమలతో ఈగలతో కుక్కలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మనుషుల కంటే కుక్కలు ఎక్కువైనాయని అన్నారు. జగిని టెక్స్టైల్స్ ద్వారా మొదటి ,ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి ఝాన్సీ ద్వితీయ బహుమతి జ్యోత్స్న తృతీయ బహుమతి ప్రసన్న గెలుచుకున్నారు. మొత్తం 150 మంది ముగ్గుల పోటీలలో పాల్గొనగా ప్రతి ఒక్కరికి ప్రైజ్‌లు అందజేశారు. యువకులకు క్రికెట్ పోటీలు నిర్వహించగా సురిగి రమేష్ ద్వారా మొదటి బహుమతి 5000 ద్వితీయ బహుమతి 2000 అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకుడు సూరిగే రమేష్ మాజీ ఎంపీటీసీ రూపని వెంకటమ్మ , మాజీ వార్డు సభ్యులు కొరదాల లింగయ్య, పాలడుగు శంకర్ ,తంతేనపల్లి సైదమ్మ ,కాశీ మల్ల విజయ్ ,కోడదల మని, సాయి ,గాదరి గంగుల యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు.



కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

లింగాల ఘనపూర్ కురుమ సంఘం క్యాలెండర్‌ను, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, స్టేషన్ ఘనపురం నియోజకవర్గం,ఎమ్మెల్యే, కడియం శ్రీహరితో కలిసి కురుమ సంఘం 2025 వ సంవత్సరం క్యాలెండర్ ను గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లింగాల ఘనపూర్ మండల కురుమ సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు.ర్యాలీ తో సమావేశం వద్ద కు చేరుకొని బాబా సాహెబ్ అంబెడ్కర్ తో పాటు,ఇతర మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం సమావేశంలో పాల్గొని కురుమ సంఘం క్యాలెండర్ ని ఆవిష్కరించారు.

సాగులో లేని భూములను గుర్తించాలి

- మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

పంటల సాగు చేయని భూములను గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో గుర్తించాలని మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి, ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. మండలంలోని చివ్వెంల, అయిలపురం గ్రామాలల్లో అధికారులతో కలిసి సాగు చేయని భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ... సాగు చేయని భూములలో రాళ్ల, గుట్టలను సర్వేయర్ ద్వారా వివరాలు సేకరించాలని, పట్టణంలోని లే అవుట్ లు, నాలాగా మార్చిన భూములను, ఇండస్ట్రీలకి సంబందించిన వివరాలను మున్సిపల్ కమిషనర్ ద్వారా తీసుకొని సాగు చేయని భూముల జాబితాలోకి చేర్చాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణయ్య, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, శైలజ, వెంకటరెడ్డి, సహస్, ఆర్ఐలు శ్రీనివాస్, శ్రావణి, సర్వేయర్ శ్యామ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మోహన్ భగవత్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నకిరేకల్



ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ దిష్టిబొమ్మను ఎస్ఎస్యుఐ ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్ మెయిన్ సెంటర్ లో దహనం చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్ మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిర ప్రతిష్టాపన జరిగిన రోజే భారత్ కు నిజమైన స్వాతంత్రం వచ్చిందని చేసిన వ్యాఖ్యలపై అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల మాజీ ఎంపీటీసీ పుట్ట సరిత సత్యనారాయణ, నాయకులు కొత్తపల్లి సైదులు, ఏకుల గణేష్, మొహమ్మద్ మొబిన్, షేర్, శివ, సాయి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-నకిరేకల్

రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసిల్దార్ ఎస్. కె. జమీరుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు బుడిగే సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు యానాల శంకర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుడు గుంట్ల సాయన్న, జిల్లా నాయకులు జిల్లా డాకయ్య, యానాల శ్రీనివాసరెడ్డి, గర్రె మురళీమోహన్, చనగాని రాములు, రాచకొండ పెద్దలు, ఉప్పల నాగరాజు, చనగాని సైదులు, వలిశెట్టి రవివర్మ వేముల విజయ్ పాల్గొన్నారు

పొల్లెగోని గోపాల్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని తాటికల్ గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు పొల్లెగోని వెంకటేష్వర్లు సోదరుడు పొల్లెగోని గోపాల్ ఇటీవల మృతి చెందగా.. గురువారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సేద్యం చేయని భూములను గుర్తించాలి

- జాయింట్ కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-మునగాల



సేద్యం చేయని భూములను క్షేత్ర స్థాయిలో పకడ్బందీ గుర్తించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు సూచించారు. గురువారం మండలం మాధవరం గ్రామంలో సర్వే నెంబర్ 92 భూమిలో సేద్యం చేయని భూమి సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్‌బుక్‌లలో విస్తీర్ణం నమోదు అయి ఉండి రాళ్ల గుట్టలు ఉన్న భూములను, కోళ్ల ఫారం అలాగే డైరీ ఫారం షెడ్డులు ఉన్న భూములను, లే అవుట్ చేసిన భూములను, నాలాగా మార్చిన భూములను క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించి వారిని రైతు భరోసా పథ కంకు అనర్హులుగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంకా మండలంలోని మాధవరం, రేపాల, కలకోవ, గణపవరం రెవెన్యూ గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యద ర్శులు నాలుగు టీములుగా ఏర్పడి వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను గుర్తించే ప్రక్రియలో ఫీల్డ్ సర్వే,విచారణలు నిర్వహించారు. రైతు భరోసా సర్వేకొత్త రే షన్ కార్డుల జాబితా ను సర్వేను సకాలంలో పూర్తి చేసి తుది జాబి తా ను అన్ని గ్రామాల గ్రామ పం చాయతీ కార్యాలయాల్లో ప్రచు రించే విధంగా తుది జాబితా త యారుకు అధికారులు దృష్టి సా రాస్తున్నారు.ఈ సర్వే పరిశీలన కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ,మండల స్పెష ల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీ ష,తహసీల్దార్ వలిగొండ ఆంజనే యులు, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్ ఎఓ రాజు పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో యువత జీవితం చిన్నాభిన్నం: సీఐ



నవతెలంగాణ-కోదాడటౌన్

డ్రగ్స్, గంజాయికి అలవాటుపడి యువత తమ జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకుంటున్నారని, డ్రగ్స్, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, పోలీస్ డిపార్ట్మెంట్ సహకరించాని సీఐ రామకృష్ణారెడ్డి యువతను కోరారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన గంజాయి డ్రగ్స్ నిర్మూలన పోస్టర్ సీఐ రామకృష్ణారెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. దేశభవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, తాత్కాలిక ఆనందం కోసమో, క్షణికమైన ఒత్తిడి నుంచి బయటపడేందుకో, లేదంటే స్నేహితుల ప్రభావం వల్లనో, స్టైల్ కోసమే కొందరు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులవుతుండడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్, డీవైఎఫ్ఐ మండల కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నడిగూడెం మండల కమిటీ నిర్వహించిన జమ్మి ఎల్లయ్య అధ్యక్షతన సమావేశంలో డివైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ మాట్లాడుతూ భావితరాలకు మార్గదర్శకంగా ఉండాల్సిన నేటి యువత గంజాయి ఊబిలో చిక్కుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇటీవలి కాలంలో గంజాయితో పట్టుబడ్డ నిందితుల్లో ఎక్కువగా విద్యార్థులు ఉండటం మరింత కలవరపాటుకు గురిచేస్తోందని, భావితరం గంజాయి ఊబిలో కూరుకుపోతోందని తెలియజేశారు. తొలుత ఆ మత్తుకోసం, అనంతరం దాని ద్వారా ధనం సంపాదించడానికి అడ్డదారులు తొక్కుతూ నేటి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటటూ తల్లిదండ్రులకు తీరని శోఖాన్ని మిగులుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం గంజాయిని నిర్మూలించడంలో ఉపేక్షించక మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి చర్యలు చేపట్టి భావితరాలకు బంగారు భవిష్యత్తును నిర్మించాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నోసిన అంజి కాసాని రాంబాబు దున్నభిమన్యుడు నరసయ్య ఆంజనేయులు వేణు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్

నవతెలంగాణ-మునుగోడు



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల్లో భాగమైన యూత్ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ అయితగోని విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రీడోత్సవాల బహుమతుల ప్రదానోత్సవ సభ డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక హామీల నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ముఖ్యంగా యువతకు నిరుద్యోగ భృతి లాంటి అనేక మైనటువంటి హామీలు ఇచ్చి మాట తప్పిందని విమర్శించారు. అనంతరం బొందు చంద్రయ్య-లక్ష్మమ్మ ఎ ఏనుగుల సురేష్ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు,పగిళ్ల మధు, కట్ట ఆంజనేయులు, వనం సంపత్, కుక్కల బాలస్వామి, బొందు అనిల్, ఎనుగుల మచ్చేందర్, బొందు ముత్యాలు, చేకూరి ప్రేమ్ సాగర్, బొందు శివ, జిల్లపల్లి శివ, గోస్కొండ శ్రీకాంత్, బొందు శ్రీను, చేకూరి అరుణ్ సాగర్, కుక్కల కార్తీక్, కుక్కల మహేష్ పాల్గొన్నారు.

స్థలం మంజూరు చేయాలని వినతి



నవతెలంగాణ-చండూరు

చండూరు పొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సంఘం నూతన భవన నిర్మాణంకోసం పట్టణంలో ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ , మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొత్త అంజిబాబు, ప్రధాన కార్యదర్శి వర్కాల కిరణ్, కోశాధికారి తుమ్మల ఆంజనేయులు, కుటుంబ భరోస ఇంచార్జ్ నల్ల స్వామి,వెంకటాచారి, కోటి, రమేష్, శ్రీశైలం, తిరుమలచారి, రామకష్ణ, వెంకన్న, సురే ష్, రమేష్, మహేష్, శివ, రమేష్, సిద్దు, నాగేంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



ప్రభుత్వ మార్గదర్శకాలుకు అనుగుణంగా నిర్దేశించిన గడువులోగా లబ్ధిదారులకు ఎంపిక పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు సూచించారు, గురువారం బీబీనగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వెరిఫికేషన్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, రేషన్ కార్డు సర్వే తీరును పర్యవేక్షించి పలు సూచనలు చేశారు, సర్వే ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రభుత్వ నిబంధన తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు దారిద్ర రేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని వివరాలు తప్పులు లేకుండా ఫారంలో నమోదు చేయాలని ఆదేశించారు, రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సహాయం కింద భూభారతి (ధరణి)పోర్టల్లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు, గ్రామపంచాయతీ మున్సిపాలిటీ రెవెన్యూ రికార్డులలో క్రోడికరించిన వాటితో పాటు గ్రామాల మ్యాప్ లను పరిశీలించాలని అధికారులకు తెలిపారు, యోగ్యం కానీ భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహశీల్దారు శ్రీధర్, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సామ ఫౌండేషన్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

వంకమామిడి గ్రామానికి చెందిన గాలి కేతమ్మ ఆనారోగ్యంతో మరణించగా.. వారి కుటుంబాన్ని పీఏసీఎస్ వైస్ చైర్మెన్ సామ మోహన్‌రెడ్డి పరామర్శించి గురువారం సామ ఫౌండేషన్ ద్వారా రూ.5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యాక్రమములో పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం, మాజీ సర్పంచ్ బొడిగే శంకరయ్య, ఉప సర్పంచ్ జింక జంగయ్య, మరియు పార్టీ నాయకులు చుక్క యాదయ్య, యనమల్ల యాదగిరి, చెక్క వెంకటేష్, గాలి స్వామి, యనమల్ల సత్యం, గాలి విష్ణు, చుక్క రమేష్, గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

బీసీలకు కామారెడ్డిలో ఇచ్చిన హామీని అమలు చేయాలి

ఓబీసీ జాక్ చైర్మెన్ డాక్టర్ అవ్వారి వేణు

నవతెలంగాణ-మునుగోడు



స్థానిక సంస్థలకు ఎన్నికల ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని ఓబీసీ జాక్‌చైర్మెన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్ డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్ లో గల రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం అమలుకోసం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీసీలకు తమ వాటా దక్కటం లేదని ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు స్థానిక సంస్థలకు ఇచ్చిన హామీ 42 శాతం బీసీల వాటా అని తెలిపారు. అంతేకాకుండా యుద్ధ ప్రాతిపదికన కులగణన లెక్కలు బహిర్గతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్, కోఆర్డినేటర్, ఓబిసి పొలిటికల్ జేఏసీ-కన్వీనర్ ఎస్బిఎన్ చారి, ముత్యాల యాదవ్, శివ, మల్లేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దగట్టు అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలి



నవతెలంగాణ-చివ్వెంల

పెద్దగట్టు అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని జాతర ప్రాముఖ్యతను కాపాడేందుకు కృషి చేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి అన్నారు. పెద్దగట్టు లింగమంతుల స్వామి నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అంతకు ముందు దేవాలయంలో దేవాదాయ శాఖ నల్గొండ పరిశీల కురాలు సుమతి కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేపించారు. 5 రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నదని, జాతర కోసం ఏర్పడ్డ కమిటీ కాదు పూర్తి స్థాయిలో పెద్దగట్టు అభివృద్ధి కోసం ఏర్పడ్డ కమిటీ అని చెప్పారు. ప్రతి పౌర్ణమికి భక్తులు ఉండేందుకు వసతికి ఏర్పాటు చేయాలన్నారు. పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేసిన ఘనత రాంరెడ్డి దామో దర్‌రెడ్డిదే అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెద్దగట్టుకు నిధులు మంజూరు చేసిన ఈ రోజు వరకు జీరో బ్యాలెన్స్ ఉండటం దురదృష్టకరమన్నారు. పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, చైర్మెన్ పోలేబొయిన నర్సయ్య యాదవ్, వైస్ చైర్మెన్‌గా పోలేబొయిన నరేష్ పిళ్లే, కమిటీ సభ్యులుగా కుర్ర సైదులు, వీరబోయిన సైదులు, సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంత బోయిన చిన్న మల్లయ్య, పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శుక్రవారం | జనవరి 17, 2025 | www.navatelangana.com

భర్తను చంపిన కేసులో ఇద్దరు భార్యలు రిమాండ్‌కు తరలింపు



నవతెలంగాణ-చివ్వెంల

భర్తను చంపిన కేసులో ఇద్దరు భార్యలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ వెల్లడించారు. చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో గురువారం వివరాలు తెలిపారు. ఈనెల 12న రాత్రి మండలంలోని గుర్రంతండాలో రత్నవత్ సైదులు తన ఇద్దరు భార్యలతో కుటుంబ కలహాలు వచ్చాయి. దీంతో ఇద్దరు భార్యలు కలిసి అతన్ని అర్ధరాత్రి రోకలి బండతో కొట్టి చంపారు. ఈ కేసులో సైదులు ఇద్దరు భార్యలైన రమ్య, సుమలతలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని సిఐ తెలిపారు. ఆయన వెంట ఎస్సై మహేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై అవగాహన



నవతెలంగాణ-తిరుమలగిరి

మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ చేయుటకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు గురించి సర్వే చేయుటకు మూడు టీములుగాను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కె నరసింహారావు, నాయబ్ తహసీల్దార్ ఎస్. కే జాన్ మమ్మద్, మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవో లాజర్ వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మండల సర్వేయర్ అలెన్ జోసఫ్ ఏ ఈ ఓ లుపంచాయతీ సెక్రటరీలు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ యోగ్యంకాని భూముల పరిశీలన పక్కాగా చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యం కాని భూముల పరిశీలనను పక్కగా చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని వెలిమినేడులో వ్యవసాయ, రెవెన్యూ అధికారుల బృందాలు నిర్వహిస్తున్న రైతు భరోసా క్షేత్రస్థాయి పరిశీలనను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా పథకం కింద భూభారతి ద్వారా డౌన్లోడ్ చేసుకున్న భూముల వివరాలు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాటిస్తున్న నియమ, నిబంధనలను వ్యవసాయ అధికారుల ద్వారాఅడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గుర్తించిన



వ్యవసాయేతర భూములైన నాలా లే-ఔట్లు, ఫ్యాక్టరీలు, ఇండ్లు, మైనింగ్, రాళ్ల రప్పలు, కొండలు, గుట్టలు ఉన్న భూములు, తదితర భూముల వివరాలను నమోదు చేస్తున్నది లేనిది పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావి వ్వకుండా రైతు భరోసా పథకాన్ని పక డ్బందీగా అమలు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి పోర్టల్‌లో పెండింగ్లో ఉన్న దర ఖాస్తులను పరిశీలించారు. కార్యాలయానికి భూ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ఫిర్యాదు దారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ధరణిలో పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆమె వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ కృష్ణ ఉన్నారు.

ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- తుంగతుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే మందుల

నవతెలంగాణ-తుంగతుర్తి

ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ రికార్డులను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఈ మేరకు గ్రామంలోని ప్రజల నుండి వసూలు చేసిన ఇంటి పన్నునల్ల పన్ను డబ్బులను బ్యాంకులో డిపాజిట్ చేసి,రిజిస్టర్లో నమోదు చేయకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలో బ్లీచింగ్ పౌడర్ ఉన్నప్పటికీ వాటిని ఎందుకు



గ్రామంలో ఉపయోగించడం లేదని ప్రశ్నించారు. వెంటనే ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్కు ఫోన్ చేసి తుంగతుర్తి గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేయాలని కోరారు.

మానుకోట ఉద్యమకారుల సదస్సును జయప్రదం చేయాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఈనెల 19న మానుకోటలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపా ధ్యక్షులు జానకిరెడ్డి పిలుపునిచ్చారు. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్‌లో గురువారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 19న మానుకోట రాళ్లను ముద్దాడాలని అన్నారు .ఉద్యమకారుల ఫోరం రాష్ట్రఅధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మానుకోటలో ఉద్యమకారుల సదస్సును నిర్వహిస్తు న్నామన్నారు. ఈ సదస్సులో ఉద్యమంలో పాల్గొన్న మానుకోట ఉద్యమ కారులను సన్మాన కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి ఉద్యమకారులు పాల్గొని మానుకోట ఉద్యమకారుల సదస్సును



విజయవంతం చేయాలని జానకి రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఐదవ వార్డ్ కౌన్సిలర్ హీరే కార్ రమేష్ జి చంద్రమౌళి నాయక్ ,కందగట్ల వీరయ్య దేశీయ నాయక్ ,కొండలు, వెంకోజీ, మధు పాల్గొన్నారు.

లబ్దిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలి

- క్షేత్ర స్థాయి పర్యటన లో సాగు చేయని భూములని జాగ్రత్తగా గుర్తించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జనవరి 26 నుండి చేపట్టబోయే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. గురువారం హుజూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల మంజూరు పథకాలపై ఆర్ డి ఓ శ్రీనివాస్ లు తో కలిసి అదనపు కలెక్టర్ పి రాంబాబు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు లబ్ధిదారుల గుర్తింపుని క్షేత్ర స్థాయి పర్యటనలో అర్బన్‌లో మున్సిపల్ కమిషనర్, రూరల్ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని సూచించారు. అంతకు ముందు హుజూర్‌నగర్ మండలం అమరవరం గ్రామంలో జరుగుతున్న సేద్యం చేయని భూముల సర్వే ని అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. సాగు చేయని భూముల గుర్తింపు విషయం లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా సర్వే చేపట్టాలని ఏమైనా అనుమానాలు ఉంటే పై అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. సాగు చేయని భూములని గుర్తించి అట్టి పట్టా దారులను రైతు భరోసా పథకంకు అనర్హులుగా గుర్తించాలని



సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సూపరిటీడెంట్ శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

'మదర్సా' విజ్ఞాన యాత్ర

నవతెలంగాణ-క్లాక్‌టవర్



పట్టణంలోని పానగల్ మదర్సా జమే ఉల్ లూమ్ పాఠశాల నుంచి విద్యార్థులను గురువారం హైదరాబాద్ లోని జూ పార్క్ ను చూపించడానికి విజ్ఞాన యాత్రకు తీసుకెళ్లారు. యాత్రలో మదర్సా సిబ్బంది అబ్దుల్ రెహమాన్ ,యాజ్ ఉల్ రహమాన్ మజీద్ కమిటీ నెంబర్ అబ్దుల్ ఫరీద్ సాబ్, అబ్దుల్ బాసిద్ అరే తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన గుంటి పురుషోత్తం మృతి చెందడంతో గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, పురుషోత్తం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. అనంతరం దహన సంస్కరాల నిమిత్తం రూ.5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మాజీ సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ ఎలుగు సత్తయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దేవసరి రాములు, , పనస రాములు, గుండు యాదయ్య, ఎలుగు ఐలయ్య, ముక్కెర్ల సోమయ్య, కొంపెల్లి రవి, వెంకట్ నర్సు, ముక్కెర్ల అశోక్, నోముల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శ్రీ హరి హరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో, అయ్యప్ప స్వాములు గురువారం, దేవాలయ గౌరవ అధ్యక్షులు డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిని ఆయన నివాసం వద్ద కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకొని అయ్యప్ప మహాప్రసాదన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మొరిగాడి వెంకటేష్, కమిటీ సభ్యులు పాసికంటి శ్రీనివాస్, పత్తి వెంకటేష్ , బోడ పట్ల సిద్ధులు,అంబాల హరీష్, ఆలేటి అజయ్ పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంపై మహిళలకు అవగాహన

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని అరూర్ కు చెందిన ఎస్సీ మహిళలకు బుధవారం హైదరాబాద్ (శినిగచెర్ల) లోని జాతీయ మాంస పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన కల్పించారు. మహిళలకు 20 చొప్పున 4 వారాల కోడి పిల్లలు, నీటి తొట్టి, దాన తొట్టి, 20 కేజీ ల దాన ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త బసవా రెడ్డి, స్థానిక పశు వైద్యాధికారులు రాం మోహన్ రెడ్డి, శ్రీనివాస్, గోపిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రామలింగం గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి జారిపడి గాయాలైయ్యాయి.ఈవిషయం తెలుసుకున్న ఆ పార్టీ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి వారి నివాసానికి వెళ్ళి పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నెమలి శ్రీధర్ రెడ్డి, చిన వెంకటేశ్వర్లు, అంజి, సోమరాజు, దుగ్గె సైదులు, దుగ్గె అంజి, పోల్ రాజు, బయ్యన్న, విష్ణు, చిన మైసయ్య పెద మైసయ్య అద్దాల మల్లయ్య, కిట్టు ఉన్నారు.

జైపాల్‌రెడ్డి స్ఫూర్తి స్థల్‌లో నివాళులర్పించిన చింతరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మాజీ కేంద్ర క్యాబినేట్ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత ఎస్.జైపాల్‌రెడ్డి 83వ జయంతి సందర్భంగా హైద్రాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో గల స్ఫూర్తి స్థల్ వద్ద జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట తడకమళ్ల పీఏసీస్ చైర్మెన్ పాదూరి సంజీవరెడ్డి, పాదూరి శేఖర్‌రెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్ ఫోన్లు అప్పగింత

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఐదుగురి బాధితులకు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రికవరీ చేసిన ఫోన్లను ఎస్సై రామ్మూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆదిరాల ఈదయ్య, మారపల్లి యాదయ్య, పాక రామకృష్ణ, ఆర్. అంజయ్య, భీమనబోయిన ఈదయ్యలు గతేడాది అక్టోబర్ నెలలో వివిధ కారణాల వల్ల సెల్ ఫోన్లు పోవడంతో ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశారని తెలిపారు. సీఈఐఆర్ యాప్ ద్వారా పోయిన సెల్ ఫోన్లను వాడుతున్న వ్యక్తుల వద్ద నుంచి రికవరీ చేసి అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు ఎస్సై రామ్మూర్తికి, ఐడి పార్టీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా

నవతెలంగాణ-ఆలేరుటౌను

ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ వ్యవసాయ యోగ్య మైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆలేరు మండలము టంగుటూరు గ్రామములో రైతు భరోసా రికార్డ్‌లను పరిశీలించారు. వ్యవసాయ పేతర (సేద్యం) లేని భూమికి రైతు భరోసా వర్తించడ జరగదని అన్నారు. సర్వే సిబ్బందికి ఎప్పటికి అప్పుడు సర్వే వివరములు తప్పకుండ రిజిస్టర్ లో నమోదు చేయాలనీ ఆదేశించారు. సర్వేలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,ఆలేరు మండల తహసల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ పంచాయతీ అధికారి పాల్గొన్నారు.

సాగులోలేని భూముల వివరాల సేకరణ

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా తీసుకున్న రైతు భరోసా పథకంకు సాగులో లేని భూముల వివరాల కోసం గురువారం కందగట్ల గ్రామంలో సర్వే ప్రారంభించారు. వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలకు సంబంధించి రెవెన్యూ అధికారులు గ్రామాల వారీగా సమాచారాన్ని సేకరించి గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరిస్తారు. ప్రభుత్వ సేకరించిన భూమికి, రియల్ ఎస్టేట్ భూములకు, రాళ్ల రప్పలు గుట్టలున్న భూములకు రైతు భరోసా వర్తించదని ప్రభుత్వం ముందుగానే తెలియజేసిందని ఆర్డిఓ వేణుమాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి దివ్య, ఆర్ఐ ప్రదీప్‌రెడ్డి, సర్వేయర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ పాల్గొన్నారు.

అప్పుల బాధ, భార్య కాపురానికి రావడం లేదని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-తుంగతుర్తి



అప్పుల బాధ,భార్య కాపురానికి రావడం లేదని ఆవేదనతో వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని రావు లపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..చింతకుంట్ల వెంకన్న(33) తండ్రి దేవయ్య వ్యవసాయం చేయడం వల్లఅప్పులు అయ్యాయి. అప్పుల విషయంలో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగి సుమారు నెలరోజుల క్రితం భార్య పిల్లలతో తన తల్లి గారి గ్రామమైన వెలుగుపల్లికి వెళ్లింది. ఈ క్రమంలో మానసికంగా ఇబ్బంది పడుతున్న చింతకుంట్ల వెంకన్న బుధవారం ఉదయం 8 గంటల సమయంలో గడ్డి మందు తాగినట్లు గుర్తించిన అతని తల్లిదండ్రులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని అన్నారు.మృతుని తండ్రి చింతకుంట్ల దేవయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అతని తల్లిదండ్రులకు అప్పగించినట్లు తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మోటకొండూరు



మండల పరిధిలోని తేర్యాల గ్రామంలో 2003-04లో 7వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 20 ఏండ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని గురువులను ఘనంగా సన్మానించారు. విద్యార్థిదశ నుండే మంచి భవిష్యత్తు ఉంటుందని వారు సత్ప్రవర్తన నడవడిక మంచి మార్గంలో పయనిస్తున్నారంటే దానికి ముఖ్య కారణం గురువులే అని ఈ కార్యక్రమంలో బొడిగె సోమయ్య, వంచ కొండల్ రెడ్డి, సామ అనిత, తోగిటి ఈశ్వరి, భూ రెడ్డి చిత్తరంజన్, మంత్రి మధు, బాజ శ్రీను, నల్ల మల్లేష్, పడకంటి వెంకటాచారి, మోటే రాజు, మోటే గణేశ్, దొంతిరి నందీశ్వర్, చిరంజీవి, మౌసిన, విజయ, కల్పన, శ్రీలత పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల పరిధిలోని కొట్యానాయక్ తండ గ్రామపంచాయతీలో సంక్రాంతి పండుగ సందర్భంగా, కే ఎస్ టి బంజార రాయల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలకు ముఖ్య అతిధిగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారులు తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ విచ్చేసి మొదటి బహుమతి రూ.10,000 షీల్డ్, మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సేల్ అధ్యక్షులు జయపాల్ నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు కల్వాలా నరేష్, సూర్యాపేట జిల్లా నాయకులు మొగలి ప్రసాద్, జాటోతు చిరంజీవి, తునికి బద్రి, దువ్వగిరి, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, నియోజకవర్గ నాయకులు లావుడ్యా వెంకన్న కత్తి



శ్రీనివాస్, ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య కిట్టు నాయక్, హరిదాస్, రమణ (ఎస్సై), ధరావత్ జుమ్మిలాల్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, హైమావతి-రామోజీ మాజీ సర్పంచ్, ధరావత్ రంగమ్మ-రవి, మాజీ ఎంపీటీసీ దాస్య కుర్ర శ్రీనివాస్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ధరావత్ బీముడు మాజీ ఉపసర్పంచ్, ధరావత్ చీన పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



- ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

నవతెలంగాణ-సూర్యాపేట

మద్యం సేవించి వాహనాలు నడపరాదని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. గురువారం స్థానిక ఈనాడు ఆఫీస్ వద్ద రోడ్డు భద్రత మాసోత్సవల్లో భాగంగా వాహనదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్‌శాఖ అనేక చర్యలు చేపడుతున్నా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే భారీ జరిమానా తప్పదని హెచ్చరించారు. మద్యం సేవించిన కేసులు పునరావృతం అయితే వాహనాలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు.

హక్కుల కోసం కలిసి పని చేద్దాం

నవతెలంగాణ-మోతే

హక్కుల కోసం అందరం కలిసి పని చేద్దామని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మార పంగు రామాంజనేయులు పిలుపునిచ్చారు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన లక్ష డప్పుల వెయ్యి గొంతుల కళాజాతను ప్రారంభించి మాట్లాడుతూ తమ సంఘము 30 ఏండ్లుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణతో పాటు అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు సకల వర్గాల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమించి పనిచేయడం జరిగిందన్నారు వర్గీకరణకు ప్రతి ఒక్కరు మద్దతు ప్రకటించాలని పిలుపునిచ్చారు ఫిబ్రవరి ఏడవ తారీఖున హైదరాబాదులో నిర్వహించు లక్ష డప్పుల 1000 గొంతు కుల కార్యక్రమంలో డప్పులతో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె లక్ష్మణ్ రాము పొడపంగి దేవయ్య, నాగార్జున, డి బక్కయ్య ఉపేందర్ పాల్గొన్నారు.

ముమ్మరంగా రైతు భరోసా సర్వే

నవతెలంగాణ-మద్దిరాల

రైతు భరోసా సర్వే ను మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నామని తహశీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు. గురువారం మండలంలోని రామచంద్రాపురంలో జరుగుతున్న సర్వేలో ఆయన పరిశీలించారు.సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు ఐటిఐ కళాశాలలో అప్రెంటిషిప్ మేళా

నవతెలంగాణ-ఆలేరుటౌను

సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అప్రెంటిసిషిప్ మేళా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, ఐటిఐ కళాశాలలో, అప్రెంటిసిషిప్ కొరకు ఐటిఐ చదివి పాస్ అయి 18 ఏండ్లు నిండిన ఆసక్తి గల యువతీ యువకులు అప్రెంటిసిషిప్ ట్రైనింగ్ కొరకు ఇట్టి అప్రెంటిసిషిప్ మేళాకు హాజరు కావాలని ఐటిఐ ప్రిన్సిపల్ బి హరికృష్ణ మండల కేంద్రంలో గురువారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అప్రెంటిసిషిప్ మేళాకు 8 కంపెనీలు పాల్గొననున్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు మీ యొక్క ఒరిజినల్, జీరాక్స్ కాపీ సర్టిఫికెట్లు మరియు బయోడేటా తీసుకొని ఈ అప్రెంటిసిషిప్ మేళాకు హాజరు కావాలని కోరారు. అప్రెంటిసిషిప్ మేళాకు సంబంధించి ఇతర వివరాల గురించి బి హరిక్రిష్ణ ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ 9866843920ని సమయం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలన్నారు. రిజిస్ట్రేషన్ లింక్ Home|Apprenticeship https://www.apprenticeshipindia.gov.in https://www.apprenticeshipindia.gov.in/candidate-registration%. నమోదు చేసుకోవాలన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 10వ తరగతి చదివిన విద్యార్థులు గురువారం ఘనంగా 22 ఏండ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరిని ఒకరు పలకరించుకొని సంతోషం వ్యక్తం చేశారు. అంతే కాకుండా తోటి మిత్రులకు సాధకబాధకలో తోడుంటామని వారు తెలిపారు. అందరం కలసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరు నిర్వాహకులుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలుముల రామ్ రెడ్డి, శ్రవణ్ కుమార్, ధరావత్ శంకర్ ,సోమేశ్వరరావు, కాసర్ల వీరారెడ్డి, తంగేళ్ల వీరారెడ్డి ,తంగేళ్ల వీరారెడ్డి, దాసరి మన్సూర్, చిత్తలూరు వెంకన్న, చల్ల శ్రీనివాసరెడ్డి ,బట్టి పల్లి వెంకన్న, గొట్టిముక్కల నవీన్ రెడ్డి, బండి మీద ఎల్లయ్య, ఎం కృష్ణ, పరమేష్ ,శీను గుణగంటి అంజి, బండమీది నాగరాజు, శ్రీకాంత్ ,నరేష్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అవయదానం అభినందనీయం

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న చెల్లెకి చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల సరిత తన ప్రాణాలను పణంగా పెట్టి లివర్ ను దానం చేయడం ను సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అబి . నందించారు గురువారం. ఎస్ఎఫ్ఐ, డి వైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని సంబంధాల కన్న రక్తసంబంధం గొప్పదని తన తోబుట్టు ప్రాణం కోసం తన ప్రాణానికి తన ప్రాణ త్యాగానికి సిద్ధం కావడం అభినందనీయమని అన్నారు . ఈ కార్యక్రమం లోఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు బత్తుల సుధాకర్ అంజపల్లి పల్లి లక్ష్మయ్య వంతం లింగయ్య బత్తుల తిరు మలేష్ బొజ్జ విజయ్ రవీందర్ రమేష్ శ్రీను జనార్ధన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.